క్లుప్తంగా

ఈవీఎంలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న రిటర్నింగ్ అధికారి

పెద్దపల్లిరూరల్: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) లపై సెక్టోరల్, రూట్ అధికారులకు గురువారం రిటర్నింగ్ అధికారి మధుమోహన్ అవగాహన కల్పించారు. ఈవీఎం యంత్రాల వినియోగంపై సంపూర్ణ అవగాహన పెంచుకోవాలన్నారు. పోలింగ్ సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

విజేతలకు బహుమతి ప్రదానం



విజేతలతో ఉపాధ్యాయులు, అధికారులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని మండల విద్యా వనరుల కేంద్రంలో గురువారం 'మానవ జీవన విధానంలో ప్రకృతిపాత్ర' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థి దశ నుంచే ప్రకృతిని పరిరక్షించేందుకు పాటించాల్సిన పద్ధతులు, అనుసరించాల్సిన చర్యలపై అవగాహన ఎలా పెంచుకోవాలోన్న విషయాన్ని అర్థం చేసుకునేందుకు ఈ ఉపన్యాస పోటీలు దోహదపడతాయని క్వాలిటీ కోఆర్డినేటర్ షేక్ అన్నారు. రామగిరి కేజీబీవీ విద్యార్థిని సింధూజ, కమాన్‌పూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని అంజుమ్ సుల్తానా, మంథని బాలుర జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఆదిత్యతేజ జిల్లాస్థాయిలో బహుమతి పొందారు. 18న జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీళ్లు పాల్గొంటారని పేర్కొన్నారు. జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి రాజనర్సు, ఎంఈవో సురేంద్రకుమార్, ఎంఎస్‌వో ఆగయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వాణిశ్రీ లింగం, మూర్తి, గంగారెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ



బహుమతి అందిస్తున్న అధికారులు

కమాన్‌పూర్: వ్యాసరచన పోటీలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి ప్రతిభ చాటాడు. జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ విజ్ఞాన్ ప్రతిష్ఠ సహకారంతో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అంజుం సుల్తానా జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి అందుకుంది. పోటీలను గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో నిర్వహించారు.

పోలీసుల విస్తృత తనిఖీ



జ్యోతినగర్: తనిఖీ చేస్తున్న పోలీసులు



ఎలిగేడు: తనిఖీ చేస్తున్న ఎస్సై వెంకటకృష్ణ



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి బస్టాండ్‌లో..



ధర్మారం: బ్యాగులు తనిఖీ చేస్తున్న పోలీసులు

జ్యోతినగర్: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఎన్టీపీసీ ఎస్సై బి.జీవన్, పోలీసు సిబ్బందితో గురువారం స్టేషన్ పరిధిలోని పలు లాడ్జీలతో పాటు జన సంచారం గల ప్రాంతాలు, బస్‌స్టాప్‌ల వద్ద, రాజీవ్ రహదారిపై వాహనాలు, ఆర్టీసీ బస్సులలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎలిగేడు, జూలపల్లి మండలాల్లో..

ఎలిగేడు/జూలపల్లి: నవంబర్ 30న జరిగే ఎన్నికల దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. గురువారం ఎలిగేడు మండలంలోని ధూళికట్ట, జూలపల్లి మండలంలోని పెద్దాపూర్, జూలపల్లి గ్రామాల్లో జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కార్ల డోర్లు, డిక్కీలను ఓపెన్ చేసి తనిఖీ చూశారు. జూలపల్లి పోలీసు సిబ్బంది ఉన్నారు.

పెద్దపల్లిలో..

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. పెద్దపల్లిలోని బస్టాండ్, రైల్వేస్టేషన్‌తో పాటు పలు ప్రధాన కూడళ్ల వద్ద గురువారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, ఇతర వస్తువులను తరలించే అవకాశముందన్న కారణంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సీఐ అనిల్‌కుమార్ తెలిపారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో..

ధర్మారం: ధర్మారం ఆర్టీసీ బస్టాండ్‌లో గురువారం ప్రయాణికుల బ్యాగులను స్థానిక ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. పోలీసులు బస్టాండుకు చేరుకుని ప్రయాణికుల బ్యాగులను పరిశీలించడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. తనిఖీల్లో ఎలాంటి నగదు లభించలేదని ఎస్సై తెలిపారు.

ఓటు వినియోగంపై కళాజాత ప్రదర్శన



విలేజ అంతర్గాంలో కళాజాత ప్రదర్శన

రామగుండం: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం, ప్రాధాన్యతను ప్రజలకు వివరించేందుకు సాంస్కృతిక బృందం కళాజాత ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం అంతర్గాం మండల పరిధిలోని అంతర్గాం జంక్షన్, విలేజి అంతర్గాం, ముర్మూర్ తదితర గ్రామాల్లో ప్రదర్శనలు నిర్వహించారు. సాంస్కృతిక బృందం ప్రతినిధులు, మెప్మా సీఓలు, ఐసీడీఎస్ సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

ఆర్‌వో ఆఫీస్‌లో కోతుల బెడద



జ్యోతినగర్: రామగుండం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఆవరణలో కోతుల బెడద ఎక్కువైంది. ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలోని ఆర్‌వో కార్యాలయం పక్కనే కిచెన్ షెడ్ ఉండటం, విద్యార్థులు భోజనం చేయగా మిగిలిన పదార్థాలు వదిలివేయడంతో కోతుల సంచారం పెరిగిపోయింది. కార్యాలయంలోకి కోతులు సంచరిస్తుండటంతో సిబ్బందితో పాటు కార్యాలయానికి వచ్చిన వారు భయపడి పోతున్నారు.

తిలక్‌నగర్ చౌరస్తాలో వీడిన అంధకారం

సాక్షి స్పందన



తిలక్‌నగర్ చౌరస్తాలో వెలుగుతున్న లైట్లు

కోల్‌సిటీ: గోదావరిఖని తిలక్‌నగర్ చౌరస్తాలో ఎట్టకేలకు అంధకారం వీడింది. నిత్యం బిజీగా ఉండే తిలక్‌నగర్ చౌరస్తాలో లైట్లు లేకపోవడంతో అంధకారంగా మారింది. ఈ సమస్యపై 'అంధకారంలో తిలక్‌నగర్ చౌరస్తా' అనే శీర్షికతో 11వ తేదీన 'సాక్షి' ప్రచురించింది. దీనిపై రామగుండం మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్ స్పందించారు. కమిషనర్ ఆదేశాలతో బల్దియా ఎలక్ట్రికల్ విభాగం సిబ్బంది వెంటనే తిలక్‌నగర్ చౌరస్తాలో వీధిలైట్లు ఏర్పాటు చేశారు. స్థానికులు 'సాక్షి' మీడియాను అభినందించారు.

సమాచార సేకరణలో నాణ్యత ఉండాలి



కేక్ కట్ చేస్తున్న ఎస్సై సంతోష్‌కుమార్

రామగుండం: సంచలనాల కోసం, పబ్లిసిటీ కోసం కాకుండా సమాచార సేకరణలో నాణ్యత, ప్రజోపయోగ అంశాలపై జర్నలిస్టులు దృష్టి సారించినప్పుడే సమాజం బాగుపడుతుందని అంతర్గాం ఎస్సై సంతోష్‌కుమార్ అన్నారు. గురువారం ప్రెస్‌భవన్‌లో నిర్వహించిన జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ప్రెస్‌భవన్ అధ్యక్షుడు కొలిపాక మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి హోమం



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఫర్టిలైజర్ సిటీ టౌన్‌షిప్‌లోని శ్రీహరిత అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని గురువారం గణపతి హోమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కర్నె అశోక్ శర్మ స్వాములకు మాల వేశారు. ఆలయ ప్రధాన గురుస్వామి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ శ్రమదానం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో గురువారం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శ్రమదానం చేశారు. చెత్త, చెదారాన్ని తొలగించారు. ప్రిన్సిపాల్ మైత్రేయి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నరహరి, అధ్యాపకులు అశోక్, రామకృష్ణ, కుమారస్వామి, రమాదేవి, ప్రసూన, అశ్విని, దీప, శ్రీలత, పుష్పలత, సంపత్ ఉన్నారు.

వైభవంగా కుంకుమార్చన



పూజల్లో పాల్గొన్న భక్తులు

సుల్తానాబాద్: పట్టణంలోని శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా మూలా నక్షత్రంలో కుంకుమార్చన చేశారు. గురువారం భక్తులు స్వామివారికి రుద్రాభిషేకం, పాలాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

'ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా'

- కాంగ్రెస్ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి విజయరమణారావు



పెద్దపల్లిరూరల్: ప్రచారంలో పాల్గొన్న విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: గెలిచినా ఓడినా ప్రజల మధ్యే ఉంటూ సేవ చేస్తున్నా. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను గెలిపించాలని పార్టీ పెద్దపల్లి అభ్యర్థి విజయరమణారావు కోరారు. పట్టణంలోని పలువార్డుల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తనకు ఒక్కసారి అవకాశమిస్తే నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషిచేస్తానన్నారు. నాయకులు సురేశ్‌గౌడ్, ముడుసు సాంబిరెడ్డి, గంట రమేశ్, సందనవేన సునీత, యాట దివ్య, ఈర్ల స్వరూప, ఎరుకల రమేశ్, శ్రీశైలం, జగదీశ్, మసూద్ పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

సుల్తానాబాద్: పట్టణంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయరమణారావు సతీమణి పావని గురువారం ఐదోవార్డులో ప్రచారం చేశారు. జెడ్పీటీసీ మినుపాల స్వరూప, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమత, మాజీ సర్పంచ్ పుష్పలత, పట్టణ అధ్యక్షుడు అబ్బయ్యగౌడ్, శ్రీనివాస్, కిషోర్ ఉన్నారు.

ఎలిగేడు మండలంలో..

ఎలిగేడు: వచ్చే ఎన్నికల్లో పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సుల్తాన్‌పూర్, ఎలిగేడు, తదితర గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. సర్పంచులు సింధూజ, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఎలిగేడు/కాల్వశ్రీరాంపూర్: సుల్తానాబాద్ మండలం ఐతరాజ్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గుజ్జేటి దేవమ్మ వెంకన్న, వార్డుసభ్యులు గురువారం ఎలిగేడు మండలం శివపల్లిలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయరమణారావు కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. రెబ్బల్‌దేవుపల్లికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఆకుల నందయ్య, లక్ష్మణ్, కాల్వశ్రీరాంపూర్, ఓదెల మండలాలకు చెందిన యువకులు కాంగ్రెస్‌లో చేరారు. అలాగే కాల్వశ్రీరాంపూర్ మండలం ఆశన్నపల్లె సర్పంచ్ మంద రమ వెంకన్న మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ నేతృత్వంలో పార్టీలో చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు మోహన్, కలీమొద్దీన్ పాల్గొన్నారు.



ప్రచారంలో విజయన్న సతీమణి పావని

సింగరేణిని ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారు



జీడీకే-రెండో గనిలో కార్మికులను కలుస్తున్న మక్కాన్‌సింగ్

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్‌సింగ్

గోదావరిఖని: సింగరేణిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నాయని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సింగరేణి కార్మికుల దీవెన యాత్రలో భాగంగా గురువారం జీడీకే-2వ గనిపై ఆయన కార్మికులను కలిశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్, ఇతర నాయకులు ఉన్నారు. అలాగే మరో కార్యక్రమంలో హమాలీ కార్మికులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరగా రాజ్‌ఠాగూర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మనాలిఠాగూర్ మాట్లాడారు.

పాపం అంటే నిరుద్యోగులకు శాపమైంది

యైటింక్లయిన్‌కాలనీ: అయ్యో పాపం అని ఓటు వేస్తే నిరుద్యోగుల పాలిట శాపమైందని కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కాలనీలోని 15, 16, 17, 18, 19 డివిజన్‌లలో ఇంటింటా తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్, మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి, కార్పొరేటర్లు శంకర్‌నాయక్, కాలనీ పట్టణ అధ్యక్షుడు గండేటి రాజేశ్, ఐదు డివిజన్ల ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.



చేపను కట్ చేస్తున్న మానసరెడ్డి

చేతి గుర్తుకు ఓటేయాలి

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పొట్యాల, విసంపేట, ఎగ్లాస్‌పూర్, ఆకెనపల్లి, సోమనపల్లి గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌ఠాకూర్ కూతురు మానసరెడ్డి పార్టీ క్రియాశీలక వ్యక్తులతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. మండల కోఆర్డినేటర్ గాదె సుధాకర్, పెంద్రు హన్మాన్‌రెడ్డి, బర్పటి శ్రీనివాస్, పానుగంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

గోదావరిఖని: రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ గెలిస్తే ప్రజలకు ముప్పేనని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. భాస్కర్‌రావుభవన్‌లో రాజ్‌ఠాగూర్‌తో కలిసి మాట్లాడారు. ఆరెల్లి పోషం, సదానందం పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను నమ్మొద్దు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు



కమాన్‌పూర్: జూలపల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు

కమాన్‌పూర్/మహదేవపూర్: సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోతో ప్రతి కుటుంబానికి భరోసా ఇస్తుందని బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు అన్నారు. మండలంలోని నాగారం, రొంపికుంట, పేరపల్లి, గొల్లపల్లె, పేంచికల్‌పేట, సిద్ధిపల్లె, జూలపల్లి, గుండారం గ్రామాల్లో ఆయన ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎంపీపీ రాసకొండ లక్ష్మి, సర్పంచ్‌లు ఇటవేన కొమురమ్మ, తాటికొండ శంకర్, బొల్లపెల్లి శంకర్‌గౌడ్, నీలం సరిత, కొండ వెంకటేశ్, ఎంపీటీసీ గాడిసెల ఉమ, అబ్బిడి వినోద, ఏఎంసీ వైస్‌చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు పాల్గొన్నారు.

24గంటల కరెంట్ ఘనత బీఆర్ఎస్‌దే

రైతులకు 24గంటల కరెంట్ ఇస్తున్న ఘనత బీఆర్ఎస్‌దేనని ఐడీసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి ఈద శంకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగారంలో ఆయన మాట్లాడారు.

మహదేవపూర్: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలు నమ్మొద్దని ఓయూ జేఏసీ నాయకుడు కుమార్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఓయూ జేఏసీ నాయకులు గురువారం ప్రచారం చేశారు.

బీసీలంతా ఐక్యంగా ఉండాలి

మంథని/రామగిరి: బీసీలంతా ఐక్యంగా ఉండి పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపించాలని బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు కె.యాదవ్ కోరారు. గురువారం మంథనిలో మాట్లాడారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

మహాముత్తారం: మండల కేంద్రంతో పాటు నేతకానిపల్లి, కోనంపేట తదితర గ్రామాల్లో గురువారం మాజీ జెడ్పీటీసీ మందల రాజిరెడ్డి, ఎంపీటీసీ శ్రీపతి సురేశ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

కాటారం: మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.

పుట్ట మధును గెలిపించాలి



మాట్లాడుతున్న ఈద శంకర్‌రెడ్డి

రామగిరి: మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధును గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ కోరారు. గురువారం సెంటినరీకాలనీ జోన్-1లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు.

ఓటమి భయంతో అసత్య ప్రచారం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ధర్మారం: సోషల్ మీడియాలో కాంగ్రెస్ అభ్యర్థిపై చేస్తున్న తప్పుడు ప్రచారంపై ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామని పార్టీ నాయకులు అన్నారు. ధర్మారంలో గురువారం విలేకరుల సమావేశంలో బ్లాక్ 2 అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బొల్లి స్వామి, కొత్త నర్సింహం, దేవి జనార్దన్, రూప్లానాయక్ మాట్లాడారు. ఓటమి భయంతో బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బద్దం అజయ్‌పాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గందం మహిపాల్, నాయకులు జనగామ తిరుపతి, కాంపెల్లి రాజేశం, బాలునాయక్, గందం మహిపాల్, ఎదుల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనాలను అదుపు చేయండి

మంథని: మంథని నియోజకవర్గ పరిధిలో సంచరిస్తున్న గుర్తు తెలియని వాహనాలను అదుపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంథని అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.హనుమనాయక్‌కు కాంగ్రెస్ మంథని డివిజన్ అసెంబ్లీ ఎన్నికల మీడియా కన్వీనర్ ఇనుముల సతీశ్ ఫిర్యాదు చేశారు. సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు లేకుండా బ్లాక్ అద్దాలతో పలు వాహనాలు తిరుగుతున్నాయని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే ఆ వాహనాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

1098 సేవలపై విద్యార్థులకు అవగాహన



ఆటల పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో 1098 హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసి క్రీడలతో కలిగే మానసిక ఎదుగుదల గురించి అవగాహన కల్పించారు. పిల్లలకు 1098 సేవలు, పరిసరాల పరిశుభ్రత, బాలికల చదువు, బాల్య వివాహాలు, లింగ వివక్షతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించారు. మహిళా సాధికారిత కోఆర్డినేటర్ దయా అరుణ, రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.